విషయము నెం: 154

విషయము:- భూ అధిగ్రహణము - నగరాభివృద్ధిసంస్థ - శనివాడ గ్రామము సర్వే నెం.86/1ఎ - సబ్బవరం మండలం - భూ అధిగ్రహణములో తీసుకున్న స్థలమునకు నష్టపరిహారమునకు బదులుగా ఇంకొక స్థలము కేటాయించుటకు డా.ఎ.శివాజి గారు పెట్టుకున్న విన్నపము గురించి.

ooo

కూర్మన్నపాలెం ఫేజ్-1 లేఅవుట్‌లో 100 అడుగుల రోడ్డు వేయుట కొరకు శనివాడ గ్రామము సర్వే నెం.86/1ఎ లో ఎ.0.85 సెంట్లు భూమిని భూ అధిగ్రహణము చేయుటకు ప్రతిపాదించడమైనది. ఈ భూ అధిగ్రహణము ప్రతిపాదన అవార్డు దశలో యున్నది. ఈ భూ స్వామి డా.ఎ. శివాజి గారు ఈ స్థలము అధిగ్రహణము చేయుటకు ఇవ్వవలసిన నష్ట పరిహారమునకు బదులుగా ఇంకొక స్థలము తనకు కేటాయించవలసినదిగా కోరిరి. వారి విన్నపము ప్రారంభములో ఆమోదించడమైనది. తదుపరి పరిశీలన చేసిన తరువాత కూర్మన్నపాలెం లేఅవుట్‌లో 1582 చ.గ. వారి భూ నష్ట పరిహారమునకు బదులుగా యిచ్చుటకు అంగీకరించడమైనది. తే.22-7-92దీ లేఖలో భూ అధిగ్రహణము అధికారి వారికి సదరు భూమికి అవార్డు పాసుచేసి, భూమి యొక్క నష్ట పరిహారమునకు బదులుగా కూర్మన్నపాలెం లేఅవుట్‌లో 1582 చ.గ. డా.ఎ. శివాజి గారికి యిమ్మనమని కోరడమైనది. కాని భూ అధిగ్రహణము అధికారి వారు వారి లేఖలో తే.24-12-92దీ లో భూమికి బదులు భూమిని యిచ్చి అవార్డు పాసు చేయుటకు వీలుకాదని తెలిపిరి. అటులయినచో సదరు భూమిని ప్రైవేటు చర్చలు ద్వారా భూ అధిగ్రహణము చేయమని కోరిరి. అందుచే ఈ విషయము పునఃపరిశీలించడమైనది. ఈ భూమికి బదులు భూమిని యిచ్చు ప్రతిపాదనలు భూ అధిగ్రహణము చట్టము క్రింద చెల్లించు నష్టపరిహారమునకు వ్యతిరేకముగా యున్నది. మరియు ఈ ప్రతిపాదనలు భవిష్యత్తులో ప్రతిపాదించిన భూ అధిగ్రహణము నకు ప్రమాద కరమైన ఆనవాయితి అగును. అందుచే నష్టపరిహారమునకు బదులు భూమిని యిచ్చు ప్రతిపాదనలు విరమించుటకు నిశ్చయించడమైనది. ఈ విధముగా డా.ఎ.శివాజిగారికి తెలియపరచడమైనది.

పై నిశ్చయమునకు వ్యతిరేకించి డా.ఎ.శివాజిగారు ప్రభుత్వము వారికి ఈ విషయములో జోక్యము చేసుకోవలసినదిగా దరఖాస్తు పెట్టిరి. ప్రభుత్వము వారు సదరు దరఖాస్తు పై ఉడా వారి నివేదిక పంపమని కోరుతూ భూ అధిగ్రహణము నిలుపుదలకు ఆజ్ఞలు జారీ చేసిరి. తే.21-3-92దీ లేఖలో ప్రభుత్వము వారికి ఉడా నివేదిక పంపడమైనది. సదరు లేఖలో భూ అధిగ్రహణము నష్ట పరిహారము చట్టము ప్రకారము తీసుకొని కూర్మన్నపాలెం లేఅవుట్‌లో స్థలము కేటాయింపుకు ప్రత్యేకముగా దరఖాస్తు పెట్టుకోవలసినదిగా డా.ఎ. శివాజి గారికి సలహా ఇవ్వవలసినదిగా ప్రభుత్వము వారిని కోరడమైనది.

భూ అధిగ్రహణము అధికారి వారు వారి లేఖలో అవార్డు తే.28-12-92దీ లోగా పాసు చేయనిచో భూ అధిగ్రహణము ప్రతిపాదనలు అంతమగునని తెలుపుతూ ఉడా వారి నిశ్చయము తెలియ చేయమని కోరిరి. అందుచే ప్రభుత్వము వారికి తే.18-5-92దీ లేఖలో ప్రభుత్వ నిర్ణయము వెంటనే తెలియజేయవలసినదిగా కోరడమైనది.

ప్రభుత్వము వారు వారి లేఖ తే.15-6-92దీ లో ఉపాధ్యక్షుల వారి మొదటి చేసిన ప్రతిపాదనలు ఆమోదించి దరఖాస్తుదారు భూమిని తీసుకొని దానికి నష్ట పరిహారము బదులుగా ఉడా వారు మొదటి ప్రతిపాదించిన భూమిని కేటాయించమని ఉత్తర్వులు జారీ చేసిరి. ప్రభుత్వము వారు ఈ ఉత్తర్వులు భవిష్యత్తులో మిగతా భూ అధిగ్రహణ కేసులకు వర్తించదని తెలిపిరి.

పై నుదహరించిన ప్రతిపాదనలు ఆమోదించ వలసినదిగా నగరాభివృద్ధి సంస్థ బోర్డు వారిని కోరడమైనది.

154. ఆమోదించడమైనది.